అర్హత ఉంటే ఇంటి వద్దకే పింఛన్:మంత్రి కాకాణి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు/ముత్తుకూరు : రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన అర్హత ఉండే ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం సర్వేపల్లి నియోజకవర్గం లోని, ముత్తుకూరు, వెంకటాచలం మండలాలలో ప్రభుత్వం పెంచిన మూడువేల రూపాయల పింఛన్‌ను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముత్తుకూరు మండలానికి సంబంధించి నిర్వహించిన వైయస్సార్ పెన్షన్ కానుక రూ. 3 వేలు పెంపు, నూతన పింఛన్ల మంజూరు కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా పెద్దఎత్తున పింఛన్లను వాలంటీర్ల ద్వారా లబ్ధిదారుల ఇంటి వద్దకు చేరుస్తూ, ఇచ్చిన మాట ప్రకారం రూ. 3 వేలు పింఛన్ అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కే దక్కిందన్నారు. జిల్లాలో 3,19,952 మంది లబ్ధిదారులకు రూ. 95.54 కోట్లు చెల్లిస్తున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వంలో చెల్లించిన పింఛన్ల మొత్తానికంటే మూడు రెట్లు అదనంగా అందిస్తున్నామని చెప్పారు. ఒక సర్వేపల్లి లోనే 40 వేల 732 మంది లబ్ధిదారులకు 12 కోట్ల 25 లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. అలాగే ముత్తుకూరు మండలంలో 8,680 మందికి రెండు కోట్ల 32 లక్షల రూపాయల పింఛన్లను ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే ఇప్పటికే ఉన్నవారు కాకుండా 118 మందికి కొత్తగా పింఛన్లను కూడా మంజూరు చేసి పంపిణీ చేస్తున్నామన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధితోపాటు, సంక్షేమ పథకాలను కూడా చేయడం జరిగిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు గాని, రైతు భరోసా, ఆసరా, మసికార్ భరోసా, టైలర్లకు, ఆటో డ్రైవర్లకు సైతం సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నటువంటి ఏకైక రాష్ట్రం ఒక్క ఆంధ్రప్రదేశ్ మాత్రమేనని ఆయన గుర్తు చేశారు. మత్స్య కారుల ప్యాకేజీల సైతం సోమిరెడ్డి గతంలో ఇష్టానుసారంగా పంపిణీ చేయడం వల్ల అనేకమందికి నేటికీ ప్యాకేజీ అందడం లేదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి ఎంపీపీ గంగవరం సుగుణ, జడ్పిటిసి సభ్యులు బందెల వెంకట రమణయ్య, ఎంపీటీసీ సభ్యులు వెంకటేశ్వర్లు, నవీద్ భాష, విజయ్ కుమార్ రెడ్డి, చీకిరి సీనమ్మ,సర్పంచులు లక్ష్మి, అన్నా బత్తిన కృష్ణవేణి, మస్తానమ్మ, ఆలపాక సీనయ్య, నాయకులు కాకుటూరు లక్ష్మణ్ రెడ్డి, ఈదురు రామ్మోహన్ రెడ్డి, మునుకూర్ రవికుమార్ రెడ్డి, స్వీపారెడ్డి రామ్మోహన్ రెడ్డి, పోలిరెడ్డి చిన్నపరెడ్డి, రాగాల వెంకటేశ్వర్లు, ముత్యం గౌడ్, మున్నా, భాస్కర్, కరుణాకర్, వెంకట రమణయ్య, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర



శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

శనివారం 6, జనవరి 2024 4పేజీలు

పోలీస్ స్టేషను తనిఖీచేసిన గుంటూరు రేంజ్ ఐజి

విశాలాంధ్ర - ఉలవపాడు : ఉలవపాడు పోలీస్ స్టేషను గుంటూరు రేంజ్ ఐజి బాలరాజు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాత్రికేయులతో ఆయన మాట్లాడుతూ మండలంలో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న విషయం తెలిసిందే. వాటిని నివారించడానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలి అనే విషయం సూచనలు చేశారు. అలాగే ఎన్నికల సమీపిస్తున్న సందర్భంగా గ్రామాలలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా బైన్డవర్ కేసులు నమోదు విషయమై ఆరా తీశారు. సిబ్బందికి ఎన్నికల విషయంలో తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాత్రికేయులు అక్రమ డీజిల్ వ్యాపార విషయమై ఆయన దృష్టికి తీసుకురాగా వాటిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో కందుకూరు సిఐ ఉలవపాడు ఎస్సైలు ఉన్నారు.

మున్సిపల్ కార్మికుల పట్ల ప్రభుత్వం మొండి వైఖరి విడనాడాలి

మునిసిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : గత మూడు రోజుల నుంచి జరుగుతున్న మున్సిపల్ కార్మికుల నిరవధిక సమ్మెలో భాగంగా శుక్రవారం మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి బందెల రవికుమార్ శిబిరాన్ని సందర్శించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సమ్మె నోటీస్ వచ్చినాక మూడు దఫాలు చర్చలకు పిలిపించి సంఘాలు పెట్టిన ప్రతిపాదనలను తిరస్కరించి ప్రభుత్వం కార్మికులకు సానుకూలంగా లేకుండా సమ్మె విరమించాలని లేనిపక్షంలో కార్మికులపై తగు శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని బెదిరించాయని ఆయన అన్నారు. ప్రభుత్వం గత ఎన్నికల్లో తన మేనిఫెస్టోలో పెట్టిన అంశాలనైనా అమలు చేయాలని ఈనెల కోరినప్పటికీ వాటిని దాటవేసే వైఖరి తప్ప పరిష్కరించే మార్గం చూపడం లేదని ఆయన అన్నారు. అదేవిధంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు కోటిదాస్ మాట్లాడుతూ కార్మికులకు కల్పించాల్సినటువంటి పని భద్రత, కనీస వేతన చట్టం, వారికి రావలసినటువంటి హక్కులు వాటి కోసమే తప్ప సమ్మె చేస్తుంది గొంతెమ్మ కోరికలు కోరటం లేదని ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో సమ్మెను ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు, ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి వై ఆనంద్ మోహన్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కాకుమాను రమణమ్మ, పులి నాగేశ్వరరావు, మహేంద్ర, రమేష్, దార్ల శేషమ్మ ,ఎద్దు కొండమ్మ, ప్రభాకర్, ప్రవీణ్, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

నర్సింగ్ స్కూల్ విద్యార్థులకు న్యాయం చేస్తాం : సబ్ కలెక్టర్

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: పట్టణంలోని కోటరెడ్డి స్కూల్ ఆఫ్ నర్సింగ్ యాజమాన్యం వారు అధిక ఫీజులను వసూలు చేస్తూ వారు చెప్పిన నగదును ఇవ్వని విద్యార్థులకు పరీక్షలు రాయనికుండా హాల్ టికెట్లు ఇవ్వక పోవడంపై సబ్ కలెక్టర్ విద్యాధరి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం విద్యార్థులను డిప్యూటీ డిఎంహెచ్వో ప్రియంవద ద్వారా ఆర్డిఓ కార్యాలయానికి పిలిపించి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఇస్తున్న విద్యా కానుకను స్కూల్ యాజమాన్యం తీసుకుంటూనే విద్యార్థుల వద్ద చట్ట వ్యతిరేకంగా అధిక ఫీజులను వసూలు చేస్తూ ఇబ్బంది పెట్టడం చట్టరీత్యా నేరమని ఆమె తెలిపారు. పరీక్షలు రాయని విద్యార్థులకు న్యాయం జరిగేలా చేస్తామని ఆమె హామీ ఇచ్చారు. స్వయంగా తనిఖీ చేస్తానని ఆమె తెలిపారు. తనిఖీ ఆరోపణలు నిర్ధారణ అయితే అనంతరం విద్యార్థుల భవిష్యత్తులతో ఆడుకున్న కోటరెడ్డి స్కూల్ ఆఫ్ నర్సింగ్ యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకొని అక్కడ ఉండే మిగిలిన విద్యార్థులను సైతం న్యాయం జరిగేలా చూస్తానని తెలిపారు.

పండగకు పప్పు లేనట్టే

రేషన్ వాహనాల దగ్గర గొడవ పడుతున్న ప్రజలు-డీలర్ల పై ఒత్తిడి

విశాలాంధ్ర - ఉలవపాడు : పౌర సరఫరా శాఖ వారి ద్వారా అందించే సరుకులు అరాకొరగా మండలానికి చేరుతున్నాయి . పండగ సమీపిస్తున్న సందర్భంగా పేద మరియు మధ్య తరగతి కుటుంబాల వారు రేషన్ ద్వారా అందించే వస్తువుల పైఆధారపడి ఉంటారు కానీ ఈ నెలలో ఉలవపాడు మండలానికి కందిపప్పు అసలే రాలేదు గతంలో విజయదశమి సందర్భంలో కూడా కందిపప్పు అందించడంలో అధికారులు మండలాన్ని చిన్నచూపు చూడగా ఈసారి సంక్రాంతి పండగకు కూడా ఇంటింటికి కందిపప్పు సరఫరా అందడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గత నాలుగైదు నెలలుగా మాకు అసలు కందిపప్పు రాలేదని కొందరు లబ్ధిదారులైతే రేషన్ డీలర్ల పై మరియు ఎండిఎం ఆపరేటర్ల పై అసహనం వ్యక్తం చేస్తున్నారు ఈ కొరత గల కారణాలేమో అర్థం కాని పరిస్థితిలో ఉందని గతం ఎన్నడు లేని విధంగా మరి ఇబ్బందికరమైన వాతావరణ సృష్టిస్తూ పేద మధ్యతరగతి కుటుంబాలకు పండగ యొక్క సంతోషాన్ని కూడా లేకుండా చేస్తున్నారని పలువురు మహిళలు చర్చించుకుంటున్నారు ఇదిలా ఉంటే వచ్చిన అరాకొరా కందిపప్పును డీలర్లు లేక ఎండిఎం ఆపరేటర్లు మండలంలోని పలు హోటళ్లకు అమ్ముకొని లబ్దిదారులకు అసలు అందించడం లేదని అలాంటి వారిపై చర్యలు తీసుకోకుండా ప్రజలను ఇబ్బంది పెట్టడం సరైనది కాదని పలువురు చర్చించుకుంటున్నారు కావున ఇకనైనా అధికారులు స్పందించి కందిపప్పు అందించడంలో చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు ఈ విషయమై విశాలాంధ్ర కందుకూరు స్టాక్ పాయింట్ డిటి ని వివరణ కోరగా కందిపప్పు తక్కువగా వస్తున్న కారణం చేత గత నెలలో ఉలవపాడు మండలానికి పంపిణీ చేశామని ఈ నెల మొత్తం కందుకూరు టౌన్ కు ఇస్తున్నామని తెలిపారు.వచ్చే నెలలో సాధ్యమైతే ఉలవపాడు కి

క్రీడల్లో అత్యుత్తమంగా రాణించాలి :మేకపాటి విక్రమ్ రెడ్డి

: ఆడుదాం ఆంధ్రా క్రికెట్ కిట్లు అందచేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ఆత్మకూరు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించే లక్ష్యంతో నిర్వహిస్తున్న క్రీడల్లో అత్యుత్తమంగా రాణించి రాష్ట్రస్థాయి క్రీడల్లో భాగం కావాలని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆత్మకూరు ఎంపీడీఓ కార్యాలయం వద్ద జరిగిన వైఎస్సార్ పింఛనుకానుక పెంపు ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి ఆడుదాం ఆంధ్రా క్రీడాంశాల్లో మండలస్థాయికి చేరుకున్న పలు జట్లకు అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులతో కలసి కిట్లను అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి మాట్లాడుతూ పాఠశాల, కళాశాలలకే పరిమితమైన క్రీడాపోటీలను ముఖ్యమంత్రి జగనన్న గ్రామీణస్థాయిలో ప్రోత్సహించే లక్ష్యంతో ఆడుదాం ఆంధ్రా క్రీడాపోటీలను ఏర్పాటు చేశారని,

క్రీడల్లో అత్యుత్తమంగా రాణించాలి :మేకపాటి విక్రమ్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి) ప్రతి ఒక్కరూ క్రీడల్లో పాల్గొనాలని, వారికి ప్రోత్సాహక నగదు బహుమతులు సైతం అందిస్తారని అన్నారు. జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష పథకం కింద రీసర్వే పూర్తి చేసుకున్న ఆత్మకూరు మండలం నువ్వురుపాడు గ్రామంలోని పలువురు లబ్ధిదారులకు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి భూహక్కు పత్రాలను శుక్రవారం అందచేశారు. 100 ఏళ్ల అనంతరం జరుగుతున్న రీసర్వే ప్రక్రియ ద్వారా రెవెన్యూ సమస్యలు తగ్గుముఖం పడుతాయనే ఉన్నత లక్ష్యంతో జగనన్న ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని, ప్రతి ఒక్కరూ దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆత్మకూరులో జరిగిన వైఎస్సార్ పింఛన్లు పెంపు ఉత్సవంలో వైఎస్సార్సీపీ నాయకులు తమ స్వంత నిధులతో అందచేసిన దుప్పట్లను ఎమ్మెల్యే మేకపాటి పలువురు వృద్ధులకు అందచేశారు. నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా ముందస్తుగా ఇలా దుప్పట్లను అందచేయడం జరిగిందని అన్నారు. ఆత్మకూరు ఆర్టీఓ కురబ మధులత, ఎంపీడీఓ బజాక్ ప్రవీణ్, జేసీయస్ కన్వీనర్ డాక్టర్ సీహెచ్ ఆదిశేషయ్య, ఎంపీపీ కేతా వేణుగోపాల్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, వైస్ చైర్మన్ లు షేక్ సర్దార్, డాక్టర్ కెవి శ్రావణ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ బీ నాగేశ్వరరావు, సొసైటి చైర్మన్లు సాన వేణుగోపాల్ రెడ్డి, బొమ్మిరెడ్డి రవికుమార్ రెడ్డి, వైస్ ఎంపీపీ కంభంశెట్టి ప్రమీల, దారా పెంచలరావు, నాయకులు శ్రీనివాసులునాయుడు, నోటి వినయ్ కుమార్ రెడ్డి, ఆంధ్రా రాజశేఖర్ రెడ్డి, జమీర్ బాష, ముజ్జు, కాలం, హరికిషోర్ రెడ్డి, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు సర్పంచ్ లు, సచివాలయ సిబ్బంది, మెప్మా సిబ్బంది, వెలుగు సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

25 వ రోజుకు చేరిన అంగన్వాడీ కార్మికుల సమ్మె

విశాలాంధ్ర-రాపూరు : రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడి కార్మి కుల సమ్మె 25 వ రోజు కు చేరింది సమ్మెలో భాగంగా రాపూరు ఐసిడిఎస్ కార్యాలయం ముందు జిల్లా ఎస్ఎఫ్ఐ కార్యదర్శి శ్రీనివాసులు, ప్రాజెక్టు అధ్యక్షురాలు ఎం.జయ సుధ, ప్రాజెక్టు కార్యదర్శి కె. ప్రమీలా అధ్వర్యాన జరిగిన ధర్నాలో భాగంగా తమ డిమాండ్స్ ను పరిష్కరించాలని కోరుతూ గొబ్బెమ్మను తట్టి అంగన్వాడీ కార్యకర్తలు నిరసన తెలిపారు.

ఏటి కాలువ పూడికతీతకు స్వంత నిధులు అందచేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ఆత్మకూరు : రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అవిరళ కృషి చేస్తున్నారని, ఆయన ఏర్పాటు చేసిన వ్యవస్థతో రైతులు ఎంతో ఆనందంగా ఉన్నారని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. ఆత్మకూరు మండలం బట్టేపాడు, అప్పారావుపాళెం పంచాయతీల పరిధిలో సుమారు 1000 ఎకరాలకు సాగునీరు అందించే ఏటి కాలువ పూడికతీత పనుల కోసం ఆయా గ్రామాల ప్రజాప్రజాతినిధులు, నాయకులు ఎమ్మెల్యే మేకపాటి దృష్టికి తీసుకొచ్చారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి ఏటికాలువ పూడికతీత పనులను స్వంత నిధులతో చేయించి ఆ పనుల కోసం వెచ్చించిన రూ. 1.25లక్షల నగదు చెక్కును శుక్రవారం ఆత్మకూరులో జరిగిన వైఎస్సార్ పింఛన్ల పెంపు ఉత్సవంలో అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు నియోజకవర్గంలో రైతుల సమస్యలను పరిష్కరించేందుకు తమ వంతుగా కృషి చేస్తున్నామని, సుమారు 400 మంది రైతులకు సంబంధించి 1000 ఎకరాల పొలాలకు సాగునీటిని అందించే ఏటి కాలువ పూడికతీత విషయం తమ దృష్టికి రావడంతో స్వంత నిధులతో పూర్తి చేయించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బట్టేపాడు పీఏసీఎస్ అధ్యక్షుడు బొమ్మిరెడ్డి రవికుమార్ రెడ్డి, నాయకులు దొరబాబు, కృష్ణమూర్తి, బట్టేపాడు రైతులు ఉన్నారు.

3వ రోజూ కొనసాగిన మున్సిపల్ కార్మికుల సమ్మె

విశాలాంధ్ర - కావలి : ఏఐటీయూసీ అనుబంధ మున్సిపల్ కార్మికులు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదురుగా చేపట్టిన మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సమ్మె శుక్రవారం మూడవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ప్రభుత్వం కార్మికుల సమస్యలను, న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని, అప్పటివరకు సమ్మె కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నెల్లూరు జిల్లా గౌరవ అధ్యక్షులు మల్లి అంకయ్య, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ పట్టణ అధ్యక్షుడు ఆదినారాయణ, కార్యదర్శి వెంకటేష్, జిల్లా కార్యదర్శి గుంజి కిషోర్, ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షుడు కొప్పర్తి నాగరాజు, రాజేష్, ప్రభావతి, లక్ష్మమ్మ, రమాదేవి, పద్మ, శ్రీలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం చాటిన జనసేన నేత కిషోర్, జానీ

-కంటైనర్ ను ఢీకొట్టిన ఎమ్మెల్సీ పర్వత రెడ్డి కారు..

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ప్రయాణిస్తున్న కారు కొడవలూరు మండలం రేగడిచెలిక సమీపంలో గురువారం రాత్రి రోడ్డు ప్రమాదానికి గురైంది. సంఘటనా స్థలంలో కంటైనర్ను ఢీకొని కారు బోల్తా పడిందని సమాచారం. ఈ ప్రమాదంలో చంద్రశేఖర్ రెడ్డికి గాయాలవగా, ఆయన పిఏ మృతి చెందారు. ప్రమాదానికి గురైన కారులో మొత్తం ఐదు మంది ప్రయాణిస్తున్నట్లు సమాచారం. మిగిలిన వారికి గాయాలైనట్లు సమాచారం. వీరు విజయవాడ నుంచి నెల్లూరు వస్తుండగా ఈ దుర్ఘటన జరిగింది. వివరాల మేరకు.. తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి గురువారం ఉపాధ్యాయుల సమస్యల పై విజయవాడలో ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిని, ఇంటర్మీడియట్ బోర్డ్ కమిషనర్ సౌరబ్ గౌరు, పాఠశాల విద్యా కమిషనర్ సురేష్ కుమార్ ను కలిశారు. వాళ్లతో చర్చించిన అనంతరం నెల్లూరుకు తిరుగు ప్రయాణంలో కొడవలూరు మండలం రేగడిచెలిక సమీపంలో ఆయన ప్రయాణిస్తున్న కారు రోడ్డు ప్రమాదానికి గురై పల్టీలు కొట్టింది. సంఘటనా స్థలంలో కంటైనర్ను ఢీకొని కారు బోల్తా పడడంతో దుర్ఘటన జరిగింది. దాంతో చంద్రశేఖర్ రెడ్డికి తలకు గాయాలవగా, ఆయన పిఏ మృతి చెందారు. ఆ కారులో ఎమ్మెల్సీ తో పాటు ఐదు మంది ప్రయాణిస్తున్నారు. మిగిలిన గన్ మాన్, డ్రైవర్, మరొకరికి గాయాలయ్యాయి. దాంతో హుటాహుటిన వారిని వైద్యశాలకు తరలించారు.

అదే సమయంలో జనసేన నాయకులు..

మంగళగిరిలో నాదెండ్ల మనోహర్ ను నెల్లూరు జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, ప్రముఖ పాన్ ఇండియా కొరియోగ్రాఫర్ జానీ కలిసినట్లు, కిషోర్ తెలిపారు. కిషోర్ వివరాల మేరకు.. తిరుగు ప్రయాణం నెల్లూరుకు కారులో ప్రయాణిస్తున్నాము. ప్రయాణిస్తున్న అదే సమయంలో రేగడి చిలక వద్ద ఒక కారు ప్రమాదానికి గురయింది. తాము ఆ కారును పరిశీలించగా కియా కారు అని గుర్తించాము. ఆ కారు ప్రమాదం జరిగినా అనంతరం ఎవరు సాయం చేసేందుకు ముందుకు రాలేదు. తాము సాయం చేసే ఉద్దేశంతో కారులో ఎవరున్నారని పరిశీలించాము. బోల్తా పడిన కారును ఎత్తి చూడగా అందులో రెడ్ క్రాస్ చైర్మన్, ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి ఉన్నారు. ఆ కారులోంచి చంద్రశేఖర్ రెడ్డి బయటకు వచ్చారు. ఆయన పీఏ వెంకటేశ్వర్లు అక్కడ స్పృహ లేకుండా పడి ఉన్నారు. వెంకటేశ్వర్లను పక్కకు తీసి తలకు గుడ్డ కట్టి కూర్చో పెట్టాము. అనంతరం ఆయన స్పృహ కోల్పోయారు. మిగిలినవారు బయటకు వచ్చారు. 108 వాహనం కోసం ఫోన్ చేయగా 20 నిమిషాలు అయినప్పటికీ రాలేదు. తొలుత చంద్రశేఖర్ రెడ్డి నన్ను చూచి కిషోర్ అని గుర్తించారు. మీరు కిషోర్ కదా ఇక్కడ ఎందుకు ఉన్నారు అని పదే పదే ప్రశ్నించారు. ఆయన తలకు గాయం అవడంతో ఆయన పదేపదే ప్రశ్నించడం చూసి మేము ఆందోళన చెందాము. వారికి వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో సమయం వృధా కాకుండా హుటాహుటిన తాము ప్రయాణిస్తున్న కారులోనే నెల్లూరులోని అపోలో హాస్పిటల్ కి తరలించాము. మార్గమధ్యంలోనే అపోలో హాస్పిటల్ డాక్టర్లకు ఫోన్లో సమాచారం అందించి జరిగిన ప్రమాదంపై సమాచారం అందించాము. అనంతరం జరిగిన ప్రమాదం ఘటనపై వారి కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా సమాచారం అందించాం. తాము మానవతా దృక్పథంతో చంద్రశేఖర్ రెడ్డి ను, ఆయనతో పాటు ప్రయాణిస్తున్న వారిని వైద్యశాలలో చేర్పించాము. గాయాలైన వారి ఆరోగ్యం బాగుండాలని తాము ప్రార్థిస్తున్నామని తెలిపారు.

ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నసీఎం : రంగారెడ్డి

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: ఆదాలకు ఓటు వేసిరూరల్ అభివృద్ధికి తోడ్పడండి అని విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి పిలుపునిచ్చారు శనివారం రూరల్ నియోజకవర్గంలో పింఛన్ల పంపిణీ సందర్భంగా జరిగిన సభలోఆయనమాట్లాడుతూభారతదేశచరిత్రలో ఎన్నికల సమయంలో వచ్చిన మాటను నిలబెట్టుకుని ప్రజారంజక పాలన అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని కొండ్రెడ్డి రంగారెడ్డి ప్రశంసించారు. ఇప్పటివరకు దేశ రాజకీయ చరిత్రలో 3000 రూపాయలు పింఛన్లను ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని, అందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ప్రతి ఒక్కరు అభినందించాలని రంగారెడ్డి ప్రజలను కోరారు. గుడపల్లిపాడు గ్రామంలోని 3వ సచివాలయంలో మూడు వేలకు పెరిగిన పింఛన్లనులబ్ధిదారులకు 2వ డివిజన్ కార్పొరేటర్ రామ్మోహన్ యాదవ్, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి, లేబూరు పరమేశ్వర రెడ్డి,1వ డివిజన్ కార్పొరేటర్ జానా నాగరాజు గౌడ్ కలసి అందించారు.

నేటి నుంచి కావలి కాలువకు నీటి విడుదల

విశాలాంధ్ర-జలదంకి: నేటి నుంచి కావలి కాలువకు సాగునీటిని విడుదల చేయనున్నారని సంఘం బ్యారేజీ వద్ద నుంచి చిన్నక్రాక రిజర్వాయర్ వరకు ఉన్న, వరి పంట వేసిన పొలాలకు సాగునీరు ఇవ్వనున్నట్లు సోమశిల వ్యవసాయ శాఖ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి 31 వరకు మాత్రమే సాగునీరు విడుదల చేస్తారని, కొత్తగా నాట్లు వేసే రైతన్నలు సాగునీటికి ఇబ్బంది పడకుండా మెట్టపైర్లు సాగు చేసుకోవాల్సిందిగా అధికారులు విజ్ఞప్తి చేశారు.

కావలి కాలువ చివరి వరకు సాగునీరు ఇవ్వాలి

విశాలాంధ్ర-జలదంకి: కావలి కాలువ చివరి వరకు సాగునీరు ఇవ్వాలని సిపిఎం నాయకులు తాళ్లూరు మాల్యాద్రి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమశిల జలాశయం, నెల్లూరు బ్యారేజి, సంఘంబ్యారేజీ, కనిగిరి రిజర్వాయర్లలో కలిపి దాదాపు 42 టీఎంసీల మేర నీరు ఉన్నాయన్నారు. రైతన్నలకు అవగాహన కల్పించి వరి, ఆరుతడి పంటలు పండించేందుకు ప్రభుత్వము చర్యలు తీసుకోవాలన్నారు. ఫ్యాక్టరీలకు నీరు కేటాయిస్తూ, పంటపొలాలకు సాగు నీరు ఇవ్వారా అంటూ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రావి మాధవ, అంతోనీ బాబు పాల్గొన్నారు.

పెంచలకోనలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర: రాపూరు : రాపూరు మండలంలోని పెంచలకోన క్షేత్రంలో వెలసియున్న శ్రీ పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి వారిదేవస్థానం నందు శుక్రవారం ధనుర్మాసంలో భాగంగా ఉదయం గం.9 లకు శ్రీ గోదా అమ్మ వారికి విశేష పూజ, క్షేత్రోత్సవం ప్రధానఅర్చకులు, వేదపండితుల మంత్రోచ్చారణలతో అత్యంత వైభవముగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించి తీర్థ ప్రసాదములు స్వీకరించడం జరిగిందని మరియు ఈ నెల 6వతేది శనివారం పెంచలకోన పుణ్యక్షేత్రము నందు శ్రీవారి జన్మ నక్షత్రం స్వాతి నక్షత్రం సందర్భంగా శనివారం ఉదయం 4 గంటలకు తిరుప్పావై సేవ, ఉ 4.15 నిలకు గోపూజ, ఉ 4.20 నీ బింది తీర్థం, ఉ 4.30 నిలకు అభిషేకము, ఉ 5.30 నిలకు చందనాలంకారము, ఉ 6 గం లకు పూలంగి సేవ, ఉ9లకు శాంతి హో మం, ఉ.11గం లకు కళ్యాణోత్సవము, సా 6.00 గంలకు బంగారు గరుడ వాహన సేవ అత్యంత వైభవముగా నిర్వహించబడును కావున భక్తాగ్రాసులెల్లరు విచ్చేసి స్వామివారిని దర్శించి తీర్థ ప్రసాదము స్వీకరించవలసినదిగా ఆలయ అసిస్టెంట్ కమీషనర్ మరియు కార్యనిర్వహణ అధికారి కోవూరు జనార్ధన్ రెడ్డి తెలియజేసారు.

స్కూటర్‌ను ఢీకొన్న కారు



విశాలాంధ్ర -మనుబోలు : చెన్నై కలకత్తా జాతీయ రహదారిపై శుక్రవారం సాయంత్రం పోలీస్ స్టేషన్ వద్ద టీవీఎస్సు ఎక్సెల్ కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో స్థానిక అంబేద్కర్ నగర్ కు చెందిన అడపాల పెంచలయ్య కు ప్రమాదం.తప్పింది. మనుబోలు కి వచ్చే ప్రయత్నంలో హైవేలో పోలీస్ స్టేషన్ దగ్గర రోడ్డుకి కుడివైపు తిరిగే ప్రయత్నంలో వెనక వస్తున్న కారు ఢీకొంది. దీంతో కారు ఢీకొన్న తీవ్రతకు పెంచలయ్య ఎగిరి డివైడర్ మధ్యలో పచ్చి గడ్డిలో పడ్డాడు. దీంతోపెంచలయ్యకు పెద్దగండం తప్పింది.ప్రమాదం జరిగిన,వెంటనే జనాలు చుట్టుముట్టారు.కారు ముందు భాగం బాగా ధ్వంసం అయింది.ఈరోజుపెంచలయ్య నిద్ర లేచిన టైం బాగుందని దైవదీనంగా ఈ రోడ్డుపైన నడిరోడ్డులో జరిగిన ప్రమాదంతో పెంచలయ్య గండం నుండి తప్పించుకున్నారని చెప్పారు.

మనుబోలు హైస్కూల్లో మధ్యాహ్న భోజనం పరిశీలన

విశాలాంధ్ర-మనుబోలు : మనుబోలు హైస్కూల్లో విద్యార్థులు అందిస్తున్న భోజనాన్ని ఏపీ ఫుడ్ కార్పొరేషన్ మెంబర్ దేవి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల్లో భోజనాలను పరిశీలించే నేపథ్యంలో మనుబోలు హై స్కూల్ ను కూడా చేశారు. చిన్నచిన్న పొరపాట్లు తప్ప నాణ్యత ప్రమాణాలు భోజనం అందించడంలో బాగున్నాయని తెలిపారు. ప్రతి విద్యార్థి భోజనం చేసి బాగా చదివి మంచి భవిష్యత్తుకు చేరాలనదే లక్ష్యమని పేర్కొన్నారు. ఏ విద్యార్థి కూడా లంచ్ బాక్స్ తెచ్చుకోకుండా పాఠశాలలో ,అంగన్వాడిలో హాస్టల్లోనే భోజనం చేయాలని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం 100శాతం లక్ష్యం చేకూరే విధంగా ఏపీ ఫుడ్ కమిషన్ అడుగులు వేస్తుందని తెలిపారు. తల్లిదండ్రులు కూడా ఏదైతే రేషన్ అందజేస్తున్నాము వాటిని తినే విధంగా ఉండాలని కోరారు. అక్షయ పాత్ర అందిస్తున్న భోజనం నాణ్యత తో పాటు పరిమాణం కూడా బాగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం ఎంతో ఖర్చుతో చేపడుతున్న ఈ కార్యక్రమం లక్ష్యం చర్య వరకు తమ వంతు కృషి చేస్తున్నాం అన్నారు. మరి కరోనా సమయంలో కూడా పాఠశాలలో భోజన పథకం నిర్విరావంగా కొనసాగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడి హేనా సుజనా, వెంకటాచలం సి డిపిఓ విజయలక్ష్మి, ఎంపీడీవో ప్రసాద్, సూపర్వైజర్ రమణమ్మ ,పాఠశాల హెచ్ఎం ఉపాధ్యాయులు, బాలింతలు ,గర్భవతులు, తదితరులు పాల్గొన్నారు.

టిడిపి కార్యక్రమాన్ని జయప్రదం చెయండి:కురుగొండ్ల

విశాలాంధ్ర -రాపూరు : వెంకటగిరి లో ఈనెల 9వ తేదీన మంగళవారం తెలుగుదేశం పార్టీ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబా బు నాయుడు అధ్యక్షతన వెంకటగిరి లో జరిగే తెలుగు దేశం పిలుస్తుంది- రా కదలిరా భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని వెంకటగిరి మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ సమన్వయకర్త కురుగొండ్ల రాపూరులో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కురుగొండ్ల మాట్లాడుతూ గ్రామ స్థాయి నుంచి టిడిపి కార్యకర్తలు కదలి రావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జెన్ని రమణయ్య, మండల అధ్యక్షులు దం దోలు వెంకటేశ్వరరెడ్డి, తిరుపతి పార్లమెంటు ఉపాధ్యక్షులు కొండ్ల పొడిరాఘవరెడ్డి,అధికార ప్రతి నిధి నువ్వుల శివ రామకృష్ణ, రాష్ట్ర ఎస్ సి సెల్ కార్యనిర్వాహ క కార్యదర్శి పచ్చి గళ్ళ రత్నం, మేజర్ పంచాయతీ అధ్యక్షులు ఏదొటి కోటీశ్వరావు,జనసేన పార్టీ వెంకటగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ గూడూరు వెంకటేశ్వర్లు, కొండాపురం కస్తూరి,డాక్టర్ వేణుగోపాల్, వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు,జనసేన నాయకులు కార్యకర్తలు, తదిత రులు పాల్గొన్నారు.

6 తేదీ లోగా పింఛన్లు పంపిణీ కార్యక్రమం

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: వలేటివారిపాలెం మండలంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఆవరణలో రేపు అనగా శనివారం ఈనెల 06వతేది ఉదయం 10.00గంటలకు వృద్ధులకు, వితంతువులు, వికలాంగులకు, ఒంటరి మహిళలకు పెరిగిన 3000రూపాయలు పింఛన్ పంపిణీ కార్యక్రమం జరుగుతుంది. ఈ పింఛన్ పంపిణీ కార్యక్రమానికి కందుకూరు శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై లబ్ధిదారులకు అందజేస్తారు. ఎంపీపీ,జెడ్పిటిసి, సర్పంచ్లు, ఎంపిటిసిలు, కో -ఆప్షన్ మెంబర్,మండలజేసీఎస్ కన్వీనర్,మండలంలోని వైసీపీ నాయకులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారధులు, వలంటీర్లు,పింఛన్ లబ్ధిదారులు అందురూ హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు పరిటాల వీరస్వామి ఒక ప్రకటనలో తెలిపారు.

పల్లెల్లోవెలుగులు నింపుతున్న
పసుపులేటి ట్రస్ట్ సేవలు

విశాలాంధ్ర-బిట్రగుంట: కావలి నియోజకవర్గంలోని బోగోలు కావలి అల్లూరు దగదర్తి మండలాలలో పసుపులేటి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న లక్షల రూపాయల విలువచేసే విద్యుత్ దీపాలు వెలుగులు నింపుతున్నాయి ప్రముఖ పారిశ్రామికవేత్త పసుపులేటి సుధాకర్ రాజకీయాలకు అతీతంగా సొంత నిధులు కోట్లాది రూపాయలు వెచ్చించి పల్లెల్లో చేస్తున్న పలు అభివృద్ధి సంక్షేమ పథకాల పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు రాబోవు కాలంలో స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల బరిలోకి దిగనున్న సుధాకర్ గ్రామ గ్రామంలో పర్యటిస్తూ ప్రజల యోగక్షేమాలు తెలుసుకుంటూ అవసరమైన సహాయ సహకారాలు అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నాడు ఎన్నికలలో తనను గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తానని హామీ ఇస్తున్నాడు ప్రజలు ఆయన చేస్తున్న సేవా కార్యక్రమాల పట్ల ఆకర్షితులై అండగా ఉంటామని హామీ ఇస్తున్నారు నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తున్న ఆయన వెంట ఆయన సోదరుడు పసుపులేటి వెంకటేశ్వర్లు చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తదితరులు ఉన్నారు

సరుకులు పంపిణీ చేసిన ఐఎఫ్‌సి ఫౌండేషన్

విశాలాంధ్ర- కందు కూరు రూరల్: కందుకూరు ఐఎఫ్సి ఫౌండేషన్ వారి ఆధ్వర్యం లో 4 సంవత్సరముల నుండి పేదలకు, వితం తవులకు, వికలాంగులకు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేస్తూ వస్తున్న ప్రతి నెల 1వ తారీకు ఇంటికి సరిపడ నిత్యావసర సరుకులు పంపిణీ కార్యక్రమం ఈ రోజున నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కందుకూర్ టౌన్ ట్రాఫిక్ ఎస్ఐ కె ఎడ్వర్డ్ మాట్లాడుతూ పేదవారికి ఆకలి తీర్చేదిశగా ఐ.ఎఫ్.సి ఫౌండేషన్ సహాయ సహకారాలు అందిస్తుంది అన్నారు. ప్రతి ఒక్కరు పేదవారికోసం సామాజిక బాధ్యతగా తోచినంత సహాయం అందిస్తే మరింత మందికి సహాయం అందించే దిశగా ఫౌండేషన్ అడుగులు వేస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు సాజిద్, సెక్రెటరీ షంషీర్, ట్రజరర్ హాఫీజ్, టౌన్ ఇంచార్జ్ అయూబ్ ఖాన్ పఠాన్, షమ్ షుద్దీన్ పాల్గొన్నారు.

అవయవదానం పత్రాలు అందజేత

విశాలాంధ్ర-ఆత్మకూరు: సావిత్రి భాయి పూలే 193వ జన్మదినాన్ని పురస్కరించుకొని పూలే ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ తరుపున నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రి కాలేజీకి ఆత్మకూరు పట్టణంలో జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయినులు డి పద్మమ్మ, కోలా సుజాతలు అవయవదాన పత్రాలను అందజేశారు. గుంటూరులో శుక్రవారం జరిగిన జ్యోతిరావుపూలే దంపతుల జీవిత చరిత్ర సెమినార్ లో బాడి డోనేషన్ పత్రాలను అందజేసినట్లు వారు తెలిపారు. ఉపయోగపడేలా మూఢనమ్మకాల నిర్మూలనలో భాగంగా తమ వంతు అవగాహన కల్పిస్తున్నట్లు వారు తెలిపారు.

కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : రాష్ట్రంలో వచ్చిన మార్పుల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీలో మళ్లీ చేరికలు మొదల య్యాయి. నెల్లూరు డిసిసి జిల్లా అధ్యక్షులు చేవూరు దేవకుమార్ రెడ్డి, ఆధ్వర్యంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుంచి సిరివెళ్ళ నరేష్ అతని అనుచరులు టిడిపి వైసిపి పార్టీ నుంచి చేరారు. ఈ సందర్భంగా దేవ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీనేత దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుమార్తె షర్మిల చేరడాని స్వాగతిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా చేరికను స్ఫూర్తిగా తీసుకొని ఈరోజు రూరల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు జరిగినవి ఇదేవిధంగా అన్ని పార్టీలలో విసుగు చెందిన నాయకులు మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ బలోపేతమే ధ్యేయంగా నిరంతరం పని చేస్తామన్నారు. రాష్ట్రంలో చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ వైపుచూస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే సీవీ శేషారెడ్డి, ఉదతా వెంకట్రావు నగర అధ్యక్షుడు ఫయాజ్ , జిల్లా కిసాన్ అధ్యక్షులు ఏటూరి శ్రీనివాసులు రెడ్డి,డిసిసి ఉపాధ్యక్షుడు బాల సుధాకర్ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వనపర్తి గణేష్ బాబు, మహిళా అధ్యక్షురాలు లతారెడ్డి, మైనారిటీ అల్లావుద్దీన్, రాజా, నాగిరెడ్డి రాజేష్, పాల్గొన్నారు.

వైఎస్ఆర్ విగ్రహం ఆవిష్కరణ

విశాలాంధ్ర -రాపూరు : రాపూరు లో శుక్రవారం సామాజిక సాధి కార బస్సు యాత్ర నా ఎస్ సి, నా ఎస్ టి,నా బిసి,నా మైనారి టీ లు అని సంబోధించడ మే కా కుండా రాజకీయలలో సముచిత స్థానం కల్పించెందుకు సామాజిక సాధికార బస్సు యాత్రలో రాపూరు మండల వైఎస్ఆర్సిపి ప్రముఖులు మాజీ ఎఎంసి చెర్మ న్ పాపకన్ను మధుసూధన రెడ్డి ప్రత్యక్ష పర్యవేక్షణలో మరియు వైఎస్ఆర్ సిపి మండలఅధ్యక్షు లు పాపకన్ను దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగే బహిరంగ సభ అన్ని హంగులతో, అత్యం త వైభవంగా సాంస్కృతిక కా ర్యక్రమాలు, ప్ర త్యేక కార్యక్రమా లతో జాతర ను తలిపుస్తునిర్వ హించారు. ఈ సందర్భంగా ది వం గత నేత మాజీ ముఖ్యమం త్రి వైఎస్ రా జశేఖ రరెడ్డి విగ్రహనికి మేరు గులు దిద్ది రాపూరు మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు పాపకన్ను దయాకర్ రెడ్డి శుక్రవారం మధ్యా హ్నం 3 గంటలకు అన్ని ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగ ణంలో ఆవిష్కరించారు. ఈ ఆ విష్కరణ కార్యక్రమములో వైఎ స్ఆర్ సిపి మండల నాయకు లు ఏటూరు విజయ శేఖర్ రెడ్డి, రాపూరు మాజీ సర్పంచ్ పిట్ట బోయిన వేంకట సుబ్బయ్య, బండి వెంకటరమణా రెడ్డి,జీబ్ బాబు, తదితరులు పాల్గొన్నారు

ఎస్ఐని మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్టీసీ అధికారులు

విశాలాంధ్ర -రాపూరు : రాపూరు ఎస్ఐ మాల్యాద్రిని కలసి సిసి ఎస్ డైరీ అందజేసిన రా పూరు ఆర్టీసి డిపో సిసిఎస్ డెలిగేట్ ఎస్ కె నిసార్ అహమ్మద్,శుక్ర వారం రాపూరు పోలీస్ స్టేషన్లో ఎస్ఐ మాల్యాద్రిని కలసి శాలువాతో సన్మానించి సిసి ఎస్ డైరీని అందజేసిన రాపూరు డిపో సి సి ఎస్ డెలిగేట్ ఎస్ కె నిసార్ అహమ్మద్ మరియు ఆర్టీసి ఉద్యోగులు

వేరుశనగలో జీవ నియంత్రణ పద్ధతులు అవసరం

విశాలాంధ్ర-ముత్తుకూరు: వేరుశనగ పంటలు జీవ నియంత్రణ పద్ధతులను రైతులు పాటించడం వల్ల అధిక దిగుబడులు సాధించవచ్చని జిల్లా వనరుల కేంద్రం డిపిడి శివ నారాయణ, ఏడిఏ లక్ష్మి మాధవి, ఏవో గీతామని తెలిపారు. శుక్రవారం కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త విజయకుమార్, కిరణ్ కుమార్ లు ముత్తుకూరు గ్రామంలో రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేరుశనగ పంటలు జీవ నియంత్రణ పద్ధతుల ద్వారా పురుగులు, తెగుళ్ల నివారణ గురించి వివరించడం జరిగింది. అలాగే విజయ్ కుమార్ మాట్లాడుతూ వేరుశనగలు వేరుకుళ్ళు ఎక్కువగా వ్యాపిస్తుందని దాని నివారణకు కాపర్ ఆక్సి క్లోరైడ్ నీ మొదళ్ళ తడిచేలాగా పిచికారి చేయవలసి ఉంటుందని తెలిపారు. డిపిడి శివన్నారాయణ మాట్లాడుతూ యూరియా మోతాదు అధికంగా వాడవద్దని అందువల్ల అగ్గి తెగులు మచ్చలు వరి పైరులో గమనించడం జరిగిందన్నారు. లక్ష్మీ మాధవి మాట్లాడుతూ వేరుశనగలు తలుపు యాజమాన్యం గురించి ఎలాంటి చర్యలు చేపట్టాలన్న విషయం రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని జ్యోష్నారాణి, బి ఏ ఏ లు, నవీన్, చందన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమీపంలోని వేరుశనగ పరిశీలించారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన కావ్య క్రిష్ణారెడ్డి

విశాలాంధ్ర - కావలి : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర అన్న కుమారుడు రాకేష్ వివాహ వేడుకలో కావలి తెలుగుదేశం నాయకులు కావ్య క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు. నెల్లూరులోని అనీల్ గార్డెన్స్ లో శుక్రవారం జరిగిన వివాహ కార్యక్రమంలో క్రిష్ణారెడ్డి పాల్గొని నూతన వధూవరులు రాకేష్ - జయశ్రీ లను ఆశీర్వదించారు.

స్కానింగ్ సెంటర్ల పరిశీలన

విశాలాంధ్ర-ఆత్మకూరు: జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పెంచలయ్య నేతృత్వంలో ఆత్మకూరు పట్టణంలోని పలు ప్రైవేట్ ఆసుపత్రుల్లో స్కానింగ్ కేంద్రాలలో శుక్రవారం ఆరోగ్య శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. డీసీపీఎన్డీటీ అధికారులు, డీఈఎంఓ శ్రీనివాసరావు, బి శ్రీనివాసరావు, డిప్యూటీ డీఈఎంఓ కనకరత్నంలు ఈ తనిఖీలు నిర్వహించారు. డాక్టర్ బీఎస్సార్ ఆసుపత్రి, అభిరామ్, కేకేఆర్, నిత్యా డయాగ్నోస్టిక్స్, క్లీయర్ స్కాన్, ప్రభుత్వ జిల్లా ఆసుపత్రులలోని స్కానింగ్ కేంద్రాల్లో ఈ తనిఖీలు నిర్వహించి రికార్డులను పరిశీలించారు. లింగ నిర్ధారణ పరీక్షలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని వారు అన్నారు. ఆసుపత్రులలో సేవలకు, ఓపీలకు వసూలు చేసే ఛార్జీలకు బోర్డులు ఏర్పాటు చేయాలని వారు సూచించారు. గర్భిణీలకు నిర్వహించే పరీక్షల వివరాలను నమోదు చేయాలని సూచించారు. వారి వెంట ఆసుపత్రుల వైద్యులు డాక్టర్ ఉషా సుందరి, అభిరామ్ ఆసుపత్రి నిర్వాహకురాలు మేకపాటి దీప్తి, బీఎస్సార్ ఆసుపత్రిలో డాక్టర్ శివశంకర్, కేకేఆర్ ఆసుపత్రి వైద్యులు సుధాకర్ రెడ్డి, అరుణమ్మలు ఉన్నారు.

అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్

విశాలాంధ్ర-బిట్రగుంట : బోగోలు మేజర్ పంచాయతీ రాజా వీధిలోని అంగన్వాడి కేంద్రాన్ని శుక్రవారం జిల్లా జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మానాద్ ఆకస్మికంగా తనిఖీ చేశాడు రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ కార్యకర్తలు తమ డిమాండ్ల సాధన కోసం సమ్మె చేస్తుండడంతో స్థానిక రెవెన్యూ అధికారులు సచివాలయ సిబ్బంది సహకారంతో పౌష్టికాహార పంపిణీకి చేసిన ఏర్పాట్లను ఆయన పరిశీలించాడు అంగన్వాడీ కేంద్రం పరిధిలోని గర్భవతులు బాలింతలకు పౌష్టికాహారం పంపిణీ చేశాడు ఐ సి డి ఎస్ సిబ్బంది అధికారుల సహకారంతో నిర్వహిస్తున్న ప్రత్యామ్నాయ ఏర్పాట్ల పట్ల ఆయన సంతృప్తిని వ్యక్తం చేశాడు పై కార్యక్రమంలో ఆయన వెంట తాసిల్దార్ హేమంత్ కుమార్ ఐ సి డి ఎస్ పర్యవేక్షణ అధికారి కోటేశ్వరి మహిళా సంరక్షణ కార్యదర్శి పుష్పలత కార్యకర్త సుప్రజ గ్రామ రెవెన్యూ అధికారులు కిరణ్ పార్థసారథి తదితరులు పాల్గొన్నారు

పేదరిక నిర్మూలనే జగనన్న లక్ష్యం : ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి

విశాలాంధ్ర-ఆత్మకూరు : ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తన పాలనలో పేదరిక నిర్మూలనే లక్ష్యంగా పనిచేశారని, ప్రతి ఒక్కరికి ఆర్థిక ప్రోత్సహాం అందిస్తూ వారు మరింత ప్రగతి సాధించేలా చర్యలు తీసుకున్నారని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆత్మకూరులోని ఎంపీడీఓ కార్యాలయంలో వద్ద ఆత్మకూరురూరల్, మున్సిపల్ పరిధిలో వైఎస్సార్ పించను కానుక పెంపు ఉత్సవంలో ఎమ్మెల్యే మేకపాటి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యేకు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పలువురు పించను లబ్దిదారులకు అధికారులు, నాయకులు,ప్రజాప్రతినిధులతో కలసి ఎమ్మెల్యే మేకపాటి పించను కానుకను అందచేశారు. అనంతరం ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ జగనన్న నాలుగున్నర సంవత్సరాల పాలనలో ప్రతి సామాజిక వర్గానికి ఆర్థికంగా అభివృద్ధి చేశారని, సంక్షేమ పథకాల ద్వారా వారిని ప్రోత్సహించారని వివరించారు. 60 సంవత్సరాలు దాటిన వృద్ధుల కోసం పించను నగదును ప్రతి సంవత్సరం రూ.250 పెంచుతూ ఈ సంవత్సరం రూ.3వేలు అందచేస్తూ వారికి ఆర్థిక భరోసా కల్పిస్తున్నారని పేర్కొన్నారు. అవ్వాతాతలు ఇబ్బందులు పడకుండా ప్రతి నెల1వ తేది ఇంటికి వచ్చి పించను అందచేసే వాలంటీర్ వ్యవస్థను ముఖ్యమంత్రి తీసుకొచ్చారని, దీంతో ఎలాంటి ఇబ్బంది లేకుండా పించన్లు వారి అందుతున్నాయని, నాలుగున్నర సంవత్సరాల పాటు ఇది గమనించిన ప్రతిపక్ష పార్టీలు వారిపై అనవసర ఆరోపణలు చేశారని, ప్రజలంతా వాలంటీర్ వ్యవస్థకే మద్దతుగా నిలిచారన్నారు. టీడీపీ, జనసేన పార్టీలు పదే పదే వాలంటీర్లపై ఆరోపణలు చేస్తూ పదిసార్లు చెబితే అబద్దం నిజమవుతుందని భావించారని, నిస్వార్థంగా సేవ చేస్తున్న వాలంటీర్లపై ఇలా ఆరోపణల చేసి ఆ వ్యవస్థను రద్దు చేసి మళ్లీ పింఛను కానుక తమ రాజకీయ అవసరాలకు వినియోగించాలని ఛూస్తున్నారని, అలాంటి వారికి మళ్లీ అవకాశం ఇస్తే అవ్వాతాతలు ఇబ్బందులు పడాల్సి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఆర్డీఓ కురబ మధులత, ఎంపీడీఓ ఐజాక్ ప్రవీణ్, జెసీయస్ కన్వీనర్ డాక్టర్ సీహెచ్ ఆదిశేషయ్య, ఎంపీపీ కేతా వేణుగోపాల్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, వైస్ చైర్మన్ లు షేక్ సర్ధార్, డాక్టర్ కెవి శ్రావణ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ బీ నాగేశ్వరరావు, సోసైటి చైర్మన్లు సానా వేణుగోపాల్ రెడ్డి, బొమ్మిరెడ్డి రవికుమార్ రెడ్డి, వైస్ ఎంపీపీ కంభంశెట్టి ప్రమీల, దారా పెంచలరావు, నాయకులు శ్రీనివాసులునాయుడు, నోటి వినయ్ కుమార్ రెడ్డి, ఆంద్రా రాజశేఖర్ రెడ్డి, జమీర్ బాష, ముజ్జు, కాలం, హరికిషోర్ రెడ్డి, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు సర్పంచ్ లు, సచివాలయ సిబ్బంది, మెప్మా సిబ్బంది, వెలుగు సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

చెత్త తరలింపు చర్యలను వెంటనే చేపట్టండి :కమీషనర్

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్: నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని స్థానిక వై.ఎం.సి.ఏ. మైదానంలో ప్రైవేటు కార్మికులచే సేకరించిన చెత్తను తరలించు చర్యలను శుక్రవారం నాడు నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ పర్యవేక్షిం చారు. నగరపాలక సంస్థ కార్మికులు సమ్మె లో భాగంగా పలు డివిజన్లలోని ప్రైవేటు కార్మికుల ద్వారా తరలించబడిన చెత్తను స్థానిక వైఎంసిఏ మైదానము నకు తరలించి అక్కడ దొంతాలి లో గల డంపింగ్ యార్డ్ కు తరలింపు చర్యలను ఎప్పటికప్పుడు పూర్తి చేయవలసినదిగా కమిషనర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇందులో భాగంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా తగు జాగ్రత్తలు పాటించాలని కమిషనర్ సూచించారు.

పాతపాలెంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలు మండలం చెన్నారాయుని పాలెం పంచాయితీ పాతపాలెంలో శుక్రవారం రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్ రావు కావలి శాసనసభ్యుడు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డితో కలిసి 20 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు పాతపాలెం లో జరుగుతున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ఆప్కాబ్ చైర్మన్ కొండూరు అనిల్ బాబు తో కలిసి 15 లక్షల రూపాయలతో నిర్మించనున్న సీసీ రోడ్డు ఐదు లక్షలతో నిర్మించనున్న పాఠశాల ప్రహరీ గోడల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు మత్స్యకారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి వచ్చిన తరువాత రాష్ట్రంలో అమలు చేసిన పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించారు అనంతరం కొత్తగా పెంచిన పెన్షన్ మూడు వేల రూపాయలను అవ్వ తాతలకు పంపిణీ చేశారు పై కార్యక్రమంలో బోగోలుమండల వైకాపా నాయకులుఅధికారులు కార్యకర్తలు గ్రామ కాపులు తదితరులు పాల్గొన్నారు

కనిగిరి సభకు భారీగా తరలిన తెలుగు తమ్ముళ్లు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: తెలుగుదేశం పార్టీ శుక్రవారం కనిగిరిలో నిర్వహించిన బహిరంగ సభకు కందుకూరు నియోజకవర్గం నుంచి భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. నియోజకవర్గ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కందుకూరు పట్టణంతో పాటు మిగిలిన ఐదు మండలాల నుంచి పార్టీ నేతలు, కార్యకర్తలు బయలుదేరి వెళ్లారు. 250 కి పైగా కార్లు, 25 బస్సులు, 300కు పైగా మోటారు సైకిళ్ళు, ఇంకా 50కి పైగా ఆటోలలో పార్టీ శ్రేణులు బహిరంగ సభలో పాల్గొనేందుకు బయలుదేరారు. ముందుగా అందరూ కందుకూరులోని పార్టీ కార్యాలయం వద్దకు చేరుకుని, జై తెలుగుదేశం, ఇంటూరి నాగేశ్వరరావు నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేసుకుంటూ ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. ఇంటూరి నాగేశ్వరరావు తోపాటు కందుకూరు పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ కమిటీ నాయకులు, వివిధ కమిటీలలో సభ్యులు పార్టీ సీనియర్ నాయకులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు.

కార్మికులకు అండ ఎర్రజెండా :సిపిఐ

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో: శుక్రవారం టౌన్ హాలు రీడింగ్ రూము నందు ఏఐటియుసి నగర కార్యకర్తల సమావేశం ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు పి.జిలానీ ఖాన్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికిముఖ్య అతిథిగాసిపిఐ నగర కార్యదర్శి అరిగెల శాయి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ , గతంలో నెల్లూరు జిల్లా లో కార్మికోద్యమానికి పెద్దన్న పాత్ర వహించిన ఏఐటియుసిని నెల్లూరు నగరంలో తిరిగి పూర్వ వైభవం తీసుకురావడమే మనందరి ప్రథమ కర్తవ్యం గా ప్రతీ కార్యకర్త పనిచేయాలన్నారు. త్వరలో ఏఐటియుసినగర మాహాసభ ఘనంగా నిర్వహించనున్నామని , ఈ మహాసభలో ఉత్సాహవంతమైన నాయకత్వాన్ని ఎన్నుకోనున్నామని , ఈ మహాసభను జయప్రదానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశం లో ఏఐటియుసి మాజీ జిల్లా కార్యదర్శి వి.రామరాజు మాట్లాడుతూ భారతదేశంలో ఎంతో ఘన చరిత్ర గల కార్మిక సంఘం ఏఐటియుసిఅని భారతదేశంలో ఈరోజు కార్మికులు తమ హక్కుల కోసం ఎన్నో చట్టాలు ఏర్పడ్డాయండి అందుకు కారణం ఏఐటీయూసీ యొక్క పోరాటఫలితమేనన్నారు. అలాగే జిల్లా కార్మిక సంఘాధికారి కార్మికులకు ప్రభుత్వం అందించే పథకాలను వినియోగించుకోవాలని వివరించారు. ఈకార్యక్రమంలోవాటంబేటినాగేంద్ర ,షేక్.ముక్తియార్,కైలాస్.సతీష్, లీల మోహన్ ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షులుఅజీజ్ ,ప్రైవేట్ఉపాధ్యాయులసంఘంనాయకులువిశ్వమోహన్,వనజమ్మ ,సుబ్రమణ్యం ,ప్రత్యూష్ , జి.తిరుమల,రమణారెడ్డి, సాయిలత తదితరులతోపాటుఆర్టీసీ,బిఎస్ఎన్ఎల్, ఆటో కార్మికుల సంఘం, బ్యాంకు ఉద్యోగుల సంఘం నాయకులు, టాక్సీ డ్రైవర్ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.